ఎఫ్ఎల్ఎన్ శిక్షణ వాయిదా వేయాలి

- స్కూల్ టీచర్స్ అసోసియేషన్

ప్రజాశక్తి-అమరావతి బ్యూరో

ఉపాధ్యాయులకు ఈ నెల 23 నుంచి 27 వరకూ జరగాల్సిన ఎఫ్ఎల్ఎన్ శిక్షణ రెండు వారాలు వాయిదా వేయాలని ప్రభుత్వానికి స్కూల్ టీచర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కాడిశెట్టి శ్రీనివాసులు, తమ్మినాన చందనరావు విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఆదివారం ఒక ప్రకటన విడుదల చేశారు. క్రిస్మస్, నూతన సంవత్సరం, సంక్రాంతి సెలవులను దృష్టిలో ఉంచుకుని వాయిదా వేయాలని కోరారు. సంక్రాంతి సెలవుల అనంతరం ఈ శిక్షణ నిర్వహించాలన్నారు.

పోలీసు విచారణకు పేర్ని నాని, కిట్టు గైర్హాజరు

ప్రజాశక్తి - కృష్ణా ప్రతినిధి

మాజీ మంత్రి పేర్ని వెంకట్రామయ్య (నాని), ఆయన తనయుడు కృష్ణమూర్తి (కిట్టు) ఆదివారం పోలీసు విచారణకు గైర్హాజరయ్యారు. గొడౌన్‌లో బియ్యం మాయం కేసులో విచారణ నిమిత్తం ఆదివారం మధ్యాహ్నం 2 గంటలలోపు కృష్ణా జిల్లా మచిలీపట్నంలోని పోలీసు స్టేషన్‌కు రావాలని వారిద్దరికీ శనివారం పోలీసులు నోటీసులు జారీ చేశారు. అయితే, పోలీసు నోటీసులకు వారు స్పందించలేదు. కృష్ణా జిల్లా బందరు మండలం పొట్లపాలెంలో పేర్ని నాని సతీమణి జయసుధకు చెందిన గోదామును ఇన్వెస్టర్ గోదాముగా పౌరసరఫరాల సంస్థ అద్దెకు తీసుకుంది. ఈ గోదాములో 4,840 బస్తాల బియ్యం మాయమైన వ్యవహారంపై కేసు నమోదైంది. ఈ కేసులో నిందితులుగా నాని సతీమణి జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ ఉన్నారు. విచారణలో భాగంగా పేర్ని నాని, కిట్టు పోలీసుస్టేషన్‌కు రావాలని కోరుతూ నోటీసులు ఇచ్చేందుకు పోలీసులు శనివారం పేర్ని నాని ఇంటికి వెళ్లారు. ఇంట్లో ఎవరూ లేకపోవటంతో నోటీసులను ఇంటి తలుపులకు అంటించి వెళ్లిపోయారు. కేసు దర్యాప్తునకు సహకరించాలని, మధ్యాహ్నం 2 గంటలలోపు స్టేషన్‌కు వచ్చి వాస్తవ విషయాలు చెప్పాలని, అందుబాటులో ఉన్న రికార్డులు ఇవ్వాలని నోటీసులో పేర్కొన్నారు. మరోపక్క నాని సతీమణి జయసుధ, ఆమె వ్యక్తిగత కార్యదర్శి మానస తేజ కోసం పోలీసులు గాలిస్తున్నారు. ప్రత్యేక బందాలుగా ఏర్పడి గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. మానస తేజ కుటుంబ సభ్యులను స్టేషన్‌కు పిలిచి విచారించారు. నాని, కిట్టు విచారణకు గైర్హాజరయినందున చట్టప్రకారం తదుపరి చర్యలు తీసుకుంటామని బందరు తాలూకా పోలీసులు తెలిపారు.

మూడు దశాబ్దాలైనా నెరవేరని 'పెన్నహోబిలం' లక్ష్యం

- లీకేజీతో నీరుగారుతున్న పిబిఆర్ ప్రాజెక్టు
- మరమ్మతులకూ నోచని వైనం

పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్

ప్రజాశక్తి- అనంతపురం ప్రతినిధి

అనంతపురం జిల్లా అంటేనే నిత్యం కరువులకు నిలయం. అత్యల్ప వర్షపాతం కలిగిన ఈ జిల్లాలో అత్యంత ప్రాధాన్యమైన పెన్నహోబిలం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ (పిఎబిఆర్) పరిస్థితి ఎక్కడ వేసిన గొంగడి అక్కడే అన్న చందంగా తయారైంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి మూడు దశాబ్దాలవుతున్నా ఇప్పటికీ పూర్తి సామర్థ్యంతో నీటిని నింపలేని పరిస్థితి ఉంది. ఇప్పటికీ భూసేకరణ సైతం పూర్తి కాలేదు. లక్ష ఎకరాల ఆయకట్టుకు నీరందివ్వాలన్న లక్ష్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు తాగునీటిని నిల్వ ఉంచుకునే ప్రాజెక్టుగానే మిగిలిపోయింది. అనంతపురం జిల్లాకు సాగు, తాగు నీరు అందించే ప్రధాన జలవనరు తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ. తుంగభద్ర డ్యామ్ నుంచి ఈ కాలువకు 32.50 టిఎంసిల నీటి కేటాయింపులు ఉన్నాయి. దీనికి అదనంగా కెసి కెనాల్ డైవర్షన్ ద్వారా పది టిఎంసిల నీళ్లను తుంగభద్ర ఎగువ ప్రధాన కాలువ నుంచే అనంతపురం జిల్లాకు కేటాయించారు. అదనంగా వచ్చిన నీటిని నిల్వ ఉంచేందుకు కూడేరు మండలం కొర్రకోడు వద్ద పిఎబిఆర్ డ్యామ్‌ను 1994లో నిర్మించారు. 11 టిఎంసిల నిల్వ సామర్థ్యంతో చేపట్టిన ఈ ప్రాజెక్టు ద్వారా లక్ష ఎకరాల ఆయకట్టుకు నీటిని అందివ్వడంతోపాటు 40 మెగావాట్ల విద్యుదుత్పత్తి చేపట్టే విధంగా దీనిని డిజైన్ చేశారు. నిర్మాణ సమయంలో లోపాలతో ప్రాజెక్టు స్పిల్‌వేలో లీకేజీలు ఏర్పడ్డాయి. వీటిని అరికట్టేందుకు సుమారు రూ.12 కోట్లకుపైగా ఇప్పటి వరకు వెచ్చించారు. గ్రౌటింగు చేశారు. అయినా, లీకేజీలను పూర్తి స్థాయిలో అరికట్టలేకపోయారు. ఇప్పటికీ లీకేజీలు ఏర్పడుతుండడంతో ఐదు టిఎంసిలు మించి నీరు నిల్వ ఉంచుకోలేకపోతున్నారు. వర్షాలు అధికంగా వచ్చిన ఏడాది కూడా అంతకు మించకుండా నీటిని దిగువకు వదిలేస్తున్నారు.

జీయోమెమ్బ్రైన్ ప్రతిపాదనలు కాగితాల్లోనే!

ప్రాజెక్టు లీకేజీలను అరికట్టేందుకు జీయోమెమ్బ్రైన్ చేయవచ్చని ఇంజనీరింగ్ నిపుణులు సూచించారు. ఈ మేరకు 2015 నుంచి ఈ ప్రతిపాదనలను జలవనరుల శాఖ అధికారులు ప్రభుత్వానికి పంపారు. ఈ రకమైన లీకేజీలను తమిళనాడులోని ఒక ప్రాజెక్టుకు వేసి నివారించారని కూడా చెబుతున్నారు. అయితే, పాలకులు ఈ మరమ్మతులపై దృష్టి సారించకపోవడంతో ప్రాజెక్టు ఉన్నా పూర్తి సామర్థ్యంతో నీటిని నింపుకోలేని పరిస్థితి నెలకొంది.

ఇప్పటికీ పూర్తవని భూసేకరణ

ఒకవైపు లీకేజీల సమస్య ఇలాగుంటే, మరోవైపు భూసేకరణ కూడా ఇప్పటికీ పూర్తవలేదు. 2,600 ఎకరాల భూసేకరణ జరగాలి. ఉరవకొండ మండలం పెద్దకౌకుంట్ల, జయపురం, కొర్రకోడు, ఎం.ఎ.హళ్లి గ్రామాల్లో భూములను సేకరించాల్సి ఉంది. ఈ భూముల సర్వే చేసి పూర్తి వివరాలు ప్రభుత్వం వద్ద ఉన్నాయి. భూసేకరణ కార్యాలయం కూడా ఏర్పాటైంది. కానీ, భూసేకరణ పూర్తవలేదు.

పూర్తి సామర్థ్యంతో నింపే చర్యలు చేపట్టాలి

అసలే కరువు ప్రాంతం. అటువంటి చోట ఉన్న జలవనరులను రక్షించుకోవాల్సిన అవసరముంది. ప్రాజెక్టు నిర్మాణం పూర్తయి మూడు దశాబ్దాలైనా ఇప్పటికీ పూర్తిగా నీటిని నిల్వ ఉంచలేకపోతున్నారు. తక్షణం మరమ్మతులను పూర్తి చేయాలి. భూసేకరణ పూర్తి చేయాలి. దీనివల్ల అధిక వర్షాలొచ్చిన సమయంలో ఇక్కడ ఎక్కువ నీటిని నిలువ చేయడానికి వీలవుతుంది.

-వి.రాంభూపాల్, సిపిఎం జిల్లా కార్యదర్శి

మహిళలు ఆర్థికశక్తిగా ఎదగాలి

- వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన నారా భువనేశ్వరి

వాటర్ ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న నారా భువనేశ్వరి

ప్రజాశక్తి- వి కోట (చిత్తూరు జిల్లా)

రాష్ట్రంలోని మహిళలందరూ ఆర్థికశక్తిగా ఎదగాలన్నదే టిడిపి కూటమి ప్రభుత్వ లక్ష్యమని నారా భువనేశ్వరి తెలిపారు. కుప్పం నియోజకవర్గ పర్యటనలో భాగంగా ఆదివారం నాలుగో రోజు చిత్తూరు జిల్లా వి కోట మండల కేంద్రంలోని మార్కెట్ యార్డులో హెరిటేజ్ రైతు సంక్షేమ నిధితో ఏర్పాటు చేసిన సుజల వాటర్ ప్లాంట్‌ను ఆమె ప్రారంభించారు. అనంతరం భువనేశ్వరి మాట్లాడుతూ గత వైసిపి పాలనలో మహిళలు, ప్రజలు తమ స్వతంత్రాన్ని కోల్పోయారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి కుప్పం పర్యటనకు వచ్చి ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటానని అన్నారు. ఎఎంసి మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు మార్కెట్ యార్డులో మూతపడిన వాటర్ ప్లాంట్ మర్మమతు చేయించి తిరిగి ప్రారంభించి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం అభినందనీయమన్నారు. పలమనేరు ఎమ్మెల్యే అమర్నాథ్‌రెడ్డి మాట్లాడుతూ పలమనేరు నుండి కృష్ణగిరి సరిహద్దుల వరకు నాలుగు లైన్లరోడ్డు నిర్మాణంతో మండలానికి ఇచ్చిన హామీని ఈ ప్రభుత్వం నెరవేరుస్తుందన్నారు. ఏనుగుల దాడుల వల్ల పంటలు నష్టంతో పాటు ప్రాణనష్టం జరుగుతోందని వాటి నివారణకు మదపుటేనుగులతో కట్టడి చేసే ప్రాజెక్టును అమలు చేయనున్నామని తెలిపారు. ఎపిఎస్ ఆర్‌టిసి వైస్ చైర్మన్ పిఎస్ మునిరత్నం, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, ఎఎంసి మాజీ చైర్మన్ రామచంద్ర నాయుడు పాల్గొన్నారు.

గుంటూరులో స్విగ్గీ 'బోల్ట్' సేవలు

ప్రజాశక్తి - బిజినెస్ బ్యూరో

ప్రముఖ ఫుడ్ డెలివరీ వేదిక స్విగ్గీ లిమిటెడ్ తాజాగా గుంటూరులో తన బోల్ట్ సేవలను ప్రారంభించినట్లు వెల్లడించింది. దీంతో ఈ నగరంలో 10 నిమిషాల్లోనే ఫుడ్ డెలివరీ సర్వీసులను అందుబాటులోకి తెచ్చినట్లయ్యిందని స్విగ్గీ ప్రాంతీయ ప్రతినిధి సిద్ధార్థ బాకో పేర్కొన్నారు. ఇక్కడ వినియోగదారులు 192 రెస్టారెంట్లలోని వంటకాలను ఎంచుకోవడానికి అవకాశం ఉంటుందన్నారు. ప్రముఖ రెస్టారెంట్‌లు క్యుఎస్ఆర్‌ల నుండి వేగంగా ఆహారాన్ని డెలివరీ చేయనున్నామన్నారు. స్విగ్గీ దేశవ్యాప్తంగా 400 కి పైగా నగరాలకు బోల్ట్‌ను విస్తరించిందన్నారు. 40వేల కంటే ఎక్కువ రెస్టారెంట్‌ల నుండి 10 లక్షల ఉత్పత్తులను డెలివరీ చేస్తోందన్నారు. ఇటీవలే ఈ సంస్థ కాకినాడలోనూ బోల్ట్ సేవలను ప్రారంభించిందన్నారు.

టాప్ 10 కంపెనీల షేర్లు నేల చూపులు

- రూ.5 లక్షల కోట్ల సంపద ఆవిరి..

ముంబయి : గత వారం స్టాక్ మార్కెట్లు భారీ నష్టాలను చవి చూడగా.. టాప్ 10 కంపెనీల సంపద లక్షల కోట్లు ఆవిరయ్యింది. బిఎస్ఇలోని అగ్రశ్రేణి 10 కార్పొరేట్ కంపెనీల మార్కెట్ కాపిటలైజేషన్ రూ.4,95,061 కోట్లు హరించుకుపోయింది. బిఎస్ఇ సెన్సెక్స్ 4,092 పాయింట్లు లేదా 4.98 శాతం పతనమయ్యింది. 2022 జూన్ తర్వాత ఒక్క వారంలో జరిగిన అతిపెద్ద నష్టం ఇదే. వచ్చే ఏడాది యుఎస్‌ఫెడ్ నాలుగు సార్లు వడ్డీ రేట్లు తగ్గించొచ్చనే అంచనాలకు చెక్ పెడుతూ.. ఆ రెగ్యులేటరీ సంస్థ కేవలం రెండు సార్లకే అవకాశం ఉందని ప్రకటించింది. దీంతో మదుపర్లు స్టాక్ మార్కెట్లపై విశ్వాసాన్ని కోల్పోయారు. ఎఫ్ఐఐలు భారీగా తరలిపోయాయి. దేశీయంగా భారత జిడిపి బలహీనంగా చోటు చేసుకోవడం మార్కెట్లలో ఒత్తిడిని పెంచింది. ఈ పరిణామాల మధ్య గడిచిన వారంలో దేశంలోనే అతిపెద్ద టెక్ కంపెనీ టిసిఎస్ మార్కెట్ కాపిటలైజేషన్ ఏకంగా రూ.1.10 లక్షల కోట్లు తుడుచుకుపెట్టుకుపోయింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ మార్కెట్ క్యాప్ రూ.91,140 కోట్ల పతనాన్ని చవి చూసింది. ఆ తర్వాత హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ ఎం క్యాప్ రూ.76,448 కోట్లు కోల్పోయింది. భారతీ ఎయిర్‌టెల్ రూ.59,055 కోట్లు, ఎస్‌బిఐ రూ.43,909 కోట్లు, ఐసిఐసిఐ బ్యాంక్ రూ.41,857 కోట్లు, ఇన్ఫోసిస్ రూ.32,300 కోట్లు చొప్పున మార్కెట్ విలువను నష్టపోయాయి. తర్వాత స్థానాల్లో ఎల్ఐసి, హెచ్‌యుఎల్, ఐటిసి కంపెనీలు అధిక విలువ కోల్పోయిన వాటిలో ఉన్నాయి. వచ్చే వారం కూడా మార్కెట్లలో ఒడిదుడుకులు ఉండొచ్చని.. రిటైల్ ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉండాలని నిపుణులు సూచిస్తున్నారు.

నష్టపోయిన పంటలకు ఎన్యుమరేషన్

- ఎపి కౌలు, రైతు సంఘం రాష్ట్ర కమిటీలు డిమాండ్

ప్రజాశక్తి - అమరావతి బ్యూరో

ఉత్తరాంధ్రలో ఇటీవల పడిన వర్షాలు, తుపానుకు తడిసి నీట మునిగి నష్టపోయిన పంటలను వెంటనే ఎన్యుమరేషన్ చేయాలని ప్రభుత్వాన్ని ఎపి కౌలు రైతు సంఘం, ఎపి రైతు సంఘం రాష్ట్ర కమిటీలు డిమాండ్ చేశాయి. వరి, మొక్కజొన్న పంటలకు ఎకరాకు రూ.30 వేలు, అపరాలకు రూ.10 వేలు నష్టపరిహారం వాస్తవంగా సాగు చేస్తున్న రైతులు, కౌలు రైతులకు ఇవ్వాలన్నారు. ఈ మేరకు ఆదివారం కౌలురైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వై రాధాకృష్ణ, ఎం హరిబాబు, ఎపి రైతు సంఘం రాష్ట్ర అధ్యక్ష, కార్యదర్శులు వి కృష్ణయ్య, ప్రభాకర్‌రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ నెల 20న అల్పపీడన ప్రభావంతో పడిన భారీ వర్షాలతో వరి, మొక్కజొన్న, మినప, పెసర పంటలకు తీవ్ర నష్టం వాటిల్లిందన్నారు. అపరాలు కొంత భాగం ఇంకా కోత దశకు రాక మునుపే నీట మునిగి కుళ్లిపోయాయన్నారు. ఈ దశలో ప్రభుత్వం వెంటనే క్షేత్రస్థాయిలో ఎన్యుమరేషన్ చేసి రైతుల వారీ నష్టాలను అంచనా వేయాలన్నారు. తడిసి రంగు మారిన ధాన్యం కొనుగోలు నిబంధనలు సడలించి ప్రభుత్వ సంస్థ ద్వారా కొనుగోలు చేసి, రైతులను ఆదుకోవాలన్నారు. తడిసిన ధాన్యం ఆరబెట్టేందుకు రైతులకు టార్పాలిన్ పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

శ్రీకాకుళం పోరాటానికి 'నక్షత్రబాట' సాక్ష్యం

ప్రజాశక్తి - శ్రీకాకుళం అర్బన్

శ్రీకాకుళం సాయుధ పోరాట ఘటనలకు 'నక్షత్రబాట' నవల సజీవ సాక్ష్యంగా నిలుస్తుందని మాతృక పత్రిక సంపాదకవర్గ సభ్యులు రమాసుందరి అన్నారు. ఆ పోరాటం ఆధారంగా ప్రముఖ రచయిత అట్టాడ అప్పలనాయుడు రచించిన నక్షత్రబాట నవలను శ్రీకాకుళం నగరంలోని వరం రెసిడెన్సీలో అమరుల వారసులు పంచాది రోజా, తామాడ అరుణ, అత్తలూరి అరుణతో కలిసి ఆదివారం ఆవిష్కరించారు. సాహితీ స్రవంతి ఆధ్వర్యాన రచయిత గంటేడ గౌరునాయుడు అధ్యక్షతన నిర్వహించిన సభలో రమాసుందరి మాట్లాడుతూ శ్రీకాకుళం సాయుధ పోరాటంలో అసువులు బాసిన అమరవీరుల కుటుంబాల్లోని స్త్రీల త్యాగాలు స్ఫూర్తిదాయకమన్నారు. ఉత్తరాంధ్ర విప్లవ ఉద్యమానికి సంబంధించిన మరింత సమాచారం, వాస్తవాలతో కూడిన చరిత్రను స్మరించడం ద్వారా సాహిత్యంలో, వర్తమాన సమాజంలో నిక్షిప్తం చేయాలన్నారు. చరిత్రను వెలికి తీసి వాస్తవాలను తెలియజేయాల్సిన అవసరముందని తెలిపారు. పంచాది రోజా, తామాడ అరుణ, అత్తలూరి అరుణ మాట్లాడుతూ తమ తల్లిదండ్రులు పోరాటంలో అశువులు బాసిన తీరు, వారు పెరిగిన విధానం, ఎదుర్కొన్న కష్టాలు, చిన్నతనం నుంచే ఉద్యమంపై ఆకర్షితులైన విధానాన్ని వివరించారు. అప్పలనాయుడు కలం నుంచి మరిన్ని రచనలు రావాలని పలువురు ఆకాంక్షించారు. కంచరాన భుజంగరావు ఆహ్వానం పలకగా, వంకల మాధవరావు, చింతాడ రామచంద్రరావు, కుత్తం వినోద్, ఇతర గాయకులు తమ పాటలతో ప్రేక్షకులకు ఉత్తేజం కలిగించారు. సాహితీ స్రవంతి రాష్ట్ర కార్యదర్శి చీకటి దివాకర్, రాజాం రచయితల వేదిక అధ్యక్షులు గార రంగనాథం, గరిమెళ్ల విజ్ఞాన కేంద్రం అధ్యక్షులు విజికె మూర్తి, సాహితీ స్రవంతి శ్రీకాకుళం కన్వీనర్ కె శ్రీనివాసులు, శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ కె.నాగమణి, సీనియర్ పాత్రికేయులు నల్లి ధర్మారావు, ఐద్వా కన్వీనర్ ఎ.లక్ష్మి, పలువురు రచయితలు, సాహితీ అభిమానులు, విద్యావేత్తలు, అభ్యుదయ, ప్రజాసంఘాల నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన

ICICI Home Finance **నమోదిత కార్యాలయం:** ఐసిఐసిఐ బ్యాంక్ టవర్స్, బాంద్రా-కుర్లా కాంప్లెక్స్, బాంద్రా (తూర్పు), ముంబై-400051

కార్పొరేట్ కార్యాలయం: ఐసిఐసిఐ హెచ్ఎఫ్‌సి టవర్, జెబి నగర్, అంధేరి కుర్లా రోడ్డు, అంధేరి తూర్పు, ముంబై-400059

శాఖ కార్యాలయం: డో.నం.23-8-156/ఎ, 1వ అంతస్తు, ఆర్.ఆర్.ఎన్‌క్లేవ్, న్యూ బాలాజీ కాలనీ, ఎ.ఐ.ఆర్.బైపాస్ రోడ్డు, ఐసిఐసిఐ బ్యాంక్ పైన, తిరుపతి-517502.

ఏదైతే

దిగువ సంతకందారు ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారిగా, సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్, 2002 క్రింద మరియు సెక్యూరిటీ ఇంట్రస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువగల సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీతలను సదరు నోటీసు స్వీకరించిన తేది నుండి 60 రోజులలోపట దిగువ పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ డిమాండ్ నోటీసులు జారీచేయడమైనది.

రుణగ్రహీతలు మొత్తం తిరిగి చెల్లించుటలో విఫలమైనందున, ప్రధానంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలకు నోటీసు ఇవ్వడమేమనగా, దిగువ పేర్కొన్న తేదిల ప్రకారం సదరు రూల్స్ యొక్క రూల్ 8తో చదువుతూ సదరు చట్టం యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను/ఆమె అధికారాలు అధ్యాయనం చేస్తూ దిగువ వివరించిన ఆస్థి దిగువ సంతకందారుడు స్వాధీనపరుచుకొన్నాడు. ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజలను హెచ్చరిండమేమనగా ఆస్థితో ఎలాంటి లావాదేవీలు జరుపరాదు మరియు ఏవైనా లావాదేవీలు జరుపదలచిన వారి ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ చార్జ్‌కు లోబడి ఉండవలెను.

రుణగ్రహీత జాగ్రత్త వహించవల్సింది ఏమనగా సెక్యూర్డ్ అస్సెట్స్‌ను విడిపించుకొనుటకు మీకు లభించిన సమయం మేరకు చట్టం యొక్క సెక్షన్ 13 యొక్క సబ్ సెక్షన్ (8) నిబంధనలను అహ్వానించడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత/సహ రుణగ్రహీల పేరు/లోను ఖాతా సంఖ్య	ఆస్థి వివరణ/స్వాధీనత తేది	డిమాండ్ నోటీసు తేది/డిమాండ్ నోటీసులో మొత్తం (రూ.)	శాఖ పేరు
1.	1. శ్రీనివాసులు మరపు (రుణగ్రహీత), మరపు నాగమణి (సహ రుణగ్రహీత)/ NHGDR00001267464.	డో.నం.140, డో.నం.140 కర్నాల వీధి, గూడూరు మున్సిపాలిటీ గూడూరు గూడూరు-524102. హద్దులు : ఉత్తరం : రౌత్ సుబ్బులక్ష్మమ్మ కాంపౌండ్ గోడ, దక్షిణం : మున్సిపల్ సిమెంటు రోడ్డు, తూర్పు : మున్సిపల్ సిమెంటు రోడ్డు, పడమర : మంగపతి వెంకటరమణయ్య ఇంటి వరసనుద సైట్/ స్వాధీనతా తేది : 18-డిసెంబరు-2024	09-05-2023 Rs. 20,10,230/-	తిరుపతి-బి

పైన పేర్కొన్న రుణగ్రహీతలు(లు)/హామీదారులు(లు) మొత్తం తిరిగిచెల్లించుటకు ఒక 30 రోజుల నోటీసు ఇక్కడ ఇవ్వడమైనది, కావునా రూల్స్ 8 మరియు 9 ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 క్రింద నిబంధనల ప్రకారం, ఈ నోటీసు ప్రచురణ తేది నుండి 30 రోజుల గడువు తీరినాక తనఖా ఆస్తులు అమ్మబడును.

తేది : 23 డిసెంబరు, 2024
ప్రదేశం : గూడూరు

అధీకృత అధికారి
ఐసిఐసిఐ హోమ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

Chola Enter a better life

చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

కార్పొరేట్ కార్యాలయం : చోళా క్రెస్ట్, సూపర్ బి, సి54 మరియు సి55, 4, తిరు వి క ఇండస్ట్రియల్ ఎస్టేట్, గిండీ, చెన్నై-600032, టి.ఎన్.

డిమాండ్ నోటీసు

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002 (రూల్స్) మరియు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్స్ అసెట్స్ మరియు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రస్ట్ యాక్ట్ 2002 ("చట్టం") యొక్క నిబంధనల క్రింద

దిగువసంతకందారు చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ యొక్క ఆధీకృత అధికారి (సెక్యూర్డ్ క్రెడిటార్) చట్టంలోని సెక్షన్ 13(12) కింద అందించబడిన అధికారాలను అమలు చేసూ, నిబంధన 3తో చదివిన సెక్షన్ కింద డిమాండ్ నోటీసు(లు) జారీ చేయబడింది. చట్టంలోని 13 (2) పేర్కొన్న నోటీసు అందిన తేదీ నుండి 60 రోజులలోపు సంబంధిత నోటీసు (ల)లో పేర్కొన్న మొత్తాన్ని తిరిగి చెల్లించవలసిందిగా రుణగ్రహీత(లు)ని పిలవడం జరిగింది. రుణగ్రహీత (లు) డిమాండ్ నోటీసు (ల) సేవలను తప్పించుకుంటున్నారని/ నివారిస్తున్నారని దిగువసంతకందారు వారు సహేతుకంగా విశ్వసిస్తున్నారు. కాబట్టి నిబంధనల ప్రకారం అనుబంధం చేయడం మరియు ప్రచురించడం ద్వారా నోటీసు సేవ ప్రభావితమవుతుంది. డిమాండ్ నోటీసు(ల)లోని విషయాలు ఇక్కడ దిగువన సంగ్రహించబడ్డాయి.

క్ర. సం.	రుణగ్రహీత / సహ-రుణగ్రహీతల పేరు మరియు చిరునామా	రుణ మొత్తం	డిమాండ్ నోటీసు తేది మరియు బాకీపడిన మొత్తం	సెక్యూర్డ్ అసెట్ / ఆస్తి వివరాలు
1	రుణ ఖాతా నెం.: HL02PDR000034057 1) శ్రీ/శ్రీమతి.కళ్యాణ్ మదెపాటి 2. శ్రీ/శ్రీమతి.కృష్ణమాచారి మదెపాటి ఇరువురి నివాసం : డో.నం.2/257-6, బుద్దయపల్లి, ప్రొద్దుటూరు, కడప, బిఎస్ఎన్ఎల్ టవర్ వెనుక వైపు, ప్రొద్దుటూరు, ఆంధ్రప్రదేశ్-516 360. **ఇక్కడ కూడా :** ఎస్.నం.273-2/ డోరు నంబరు కేటాయించబడని రామేశ్వరం, సోముల వారిపల్లి గ్రామ పంచాయతీ, ప్రొద్దుటూరు మండలం, వై.ఎస్.ఆర్.కడప జిల్లా రామేశ్వరం సోములవారిపల్లి ప్రొద్దుటూరు వై.ఎస్.ఆర్.కడప జిల్లా-516360 ఆంధ్రప్రదేశ్, చౌడేశ్వరి గుడి వద్ద, ప్రొద్దుటూరు-516 360.	₹ 30,00,000/-	18.12.2024 రూ. 31,00,508/- (ముప్పై ఒక్క లక్షల ఐదు వందల ఎనిమిది రూపాయలు మాత్రమే) 10.12.2024 నాటికి	273-2/ విస్తీర్ణం 2-36 సెంట్లు. పైకి విస్తీర్ణం 0-08 సెంట్లు. మరియు 155 చ.లిం.లు. పైకి విస్తీర్ణం ఎ.లు. 0-04 సెంట్లు. మరియు 77 (1/2) చ.లిం.లు. లేదా 197.36 చ.గ.లు. సోములవారిపల్లి పంచాయతీ రెసిడెన్షియల్ రామేశ్వరం గ్రామ ఫీల్డ్, ప్రొద్దుటూరు తాలూక, వైఎస్ఆర్ జిల్లా, ఆంధ్రప్రదేశ్-516 360 సరిహద్దులు : తూర్పు : 20 అ.లు. వెడల్పు ఉమ్మడి రాస్తా, పడమర : ఉండల ఎల్లమ్మ మరియు ఇతరుల స్థలం, ఉత్తరం : మదక హర్షవర్ధన్ సైట్, దక్షిణం : ఉండెల ఎల్లమ్మ మరియు ఇతరుల సైట్.
2	రుణ ఖాతా నెం.: HL05PDR000024610 1) శ్రీ/శ్రీమతి.కుల్లాయప్ప పైడిపాళ్ల 2. శ్రీ/శ్రీమతి.సాయిదమ్మ పైడిపాళ్ల ఇరువురి నివాసం : డో.నం.1/16, మురారిచింతల, కడప, మక్కా మసీదు, పులివెందుల, ఆంధ్రప్రదేశ్-516 390. **ఇక్కడ కూడా :** ఎస్‌వై.నం.232/2, వైఎస్ఆర్ జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, పులివెందుల సబ్ డివిజన్, పులివెందుల మున్సిపల్ ఏరియా, పులివెందుల గ్రామం, పర్నపల్లి రోడ్డు వద్ద, పులివెందుల-516 390.	₹ 18,00,000/-	18.12.2024 రూ. 20,35,089/- (ఇరవై లక్షల ముప్పై ఐదు వేల ఎనభై తొమ్మిది రూపాయలు మాత్రమే) 17.12.2024 నాటికి.	ఎస్‌వై.నం.232/2, డో.నం.1-6-200 వద్ద, వార్డు నం.1, నగరిగుట్ట దర్గా వీధి, పర్నపల్లి రోడ్డు, పులివెందుల మున్సిపాలిటీ, కడప జిల్లా-516 390, సరిహద్దులు : ఉత్తరం : ప్లాట్ నం.17, దక్షిణం : ప్లాట్ నం.19, తూర్పు : 5.48 మీ.లు. వెడల్పు రోడ్డు, పడమర : ఎ.ముసలయ్య ఆస్తి.

రుణగ్రహీత(లు) డిమాండ్ నోటీసు (లు)కు కట్టుబడి ఉండాలని మరియు ఈ ప్రచురణ తేదీ నుండి 60 రోజులలోపు వర్తించే వడ్డీ, అదనపు వడ్డీ, బౌన్స్ ఛార్జీలు, ఖర్చులు మరియు ఖర్చులతోపాటు అందులో పేర్కొన్న డిమాండ్ మొత్తాన్ని చెల్లింపు యొక్క సాక్షాత్కార తేదీ వరకు చెల్లించాలని దీని ద్వారా సూచించారు. చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సురక్షిత రుణదా అని మరియు రుణగ్రహీత (లు) పొందే రుణ సదుపాయం స్థిరాస్తి/ ఆస్తులు తనఖాగా ఉంచిన సురక్షి ఆస్తి (లు)కి వ్యతిరేకంగా సురక్షి రుణం అని రుణగ్రహీత (లు) గమనించవచ్చు. రుణగ్రహీతలు నిర్దీ గడువులోగా తమ బాధ్యతలను పూర్తి చేయడంలో విఫలమైతే, సురక్షితమైన ఆస్తులు (లు) స్వాధీనం చేసుకోవడానికి చట్టంలోని సెక్షన్ 13 (4) ప్రకారం అన్ని హక్కులను వినియోగించుకోడానికి సురక్షి రుణదాకు అర్హత ఉంటుంది. విక్రయం ద్వారా చట్టం మరియు దాని క్రింద ఉన్న నిబంధనల ప్రకారం అందుబాటులో ఉన్న ఏదైనా ఇతర పరిష్కారాన్ని అమలు చేయడం ద్వారా మరియు ద్వారా వాటిని బదిలీ చేయడానికి మాత్రమే పరిమితం కాకుండా. సురక్షిత రుణదాతకు అమ్మకం లేదా బదిలీ హక్కును అమలు చేయడానికి ముందు సురక్షి ఆస్తులు(లు) **అటాచ్ మరియు/లేదా సీల్** చేయడానికి కూడా అధికారం ఉంది. సురక్షిత ఆస్తుల (ల) విక్రయం ర్వా, సెక్యూర్డ్ క్రెడిటార్‌కు చెల్లించాల్సిన బకాయిలను కవర్ చేయడానికి తనఖా పెట్టబడిన ఆస్తుల విలువ సరిపోకపోతే, బ్యాలెన్స్ బకాయిలను తిరిగి పొందటానికి ప్రత్యేక చట్టపరమైన చర్యలను ప్రారంభించే హక్కు కూడా సెక్యూర్డ్ క్రెడిటార్‌కు ఉంది. ఈ పరిహారం అదనంగా మరియు ఏదైనా ఇతర చట్టం ప్రకారం సెక్యూర్డ్ క్రెడిటార్‌కు అందుబాటులో ఉన్న అన్ని ఇతర నివారణలకు స్వతంత్రంగా ఉంటుంది.

అందుబాటులో ఉన్న సమయానికి సంబంధించి చట్టంలోని సెక్షన్ 13(8) కి, సురక్షిత ఆస్తులను మరియు చట్టంలోని సెక్షన్ 13(13)కి రుణగ్రహీతల దృష్టిని ఆహ్వానిస్తున్నారు. దీని ద్వారా రుణగ్రహీత (లు) సురక్షిత ఆస్తి (ల)ను పాడు చేయడం లేదా వాటితో వ్యవహరించడం లేదా అమ్మకం, లీజు లేదా ఇతరత్రా (సాధారణ వ్యాపారంలో కాకుండా) ఏదైనా సురక్షి ఆస్తి(ల) యొక్క ముందస్తు వ్రాతపూర్వక అనుమతి లేకుండా బదిలీ చేయడం నుండి నిరోధించబడింది/ నిషేధించబడింది సెక్యూర్డ్ క్రెడిటార్ మరియు పైన పేర్కొన్న వాటిని పాటించకపోవడం, పేర్కొన్న చట్టంలోని సెక్షన్ 29 ప్రకారం శిక్షార్హమైన నేరం. డిమాండ్ నోటీసు కాపీ కింద సంతకం చేసిన వారి వద్ద అందుబాటులో ఉంటుంది మరియు రుణగ్రహీత (లు) వారు కోరుకున్నట్లయితే, సాధారణ కార్యాలయ వేళల్లో ఏదైనా పని దినాన దిగువ సంతకం చేసిన వారి నుండి సేకరించుకోవచ్చును.

సం/-
ప్రదేశం : వైఎస్ఆర్/కడప, ఆంధ్రప్రదేశ్
తేది : 18.12.2024

అధీకృత అధికారి
చోళమండలం ఇన్వెస్ట్‌మెంట్ అండ్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ తరపున

OMKARA ASSETS RECONSTRUCTION PVT LTD.

ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్

CIN: U67100TZ2014PTC020363

కార్పొరేట్ ఆఫీసు: కోహినూర్ స్క్వేర్, 47వ అంతస్తు, ఎన్.సి.కేల్కర్ మార్గ్, ఆర్.జి.గడ్కరీ చౌక్, దాదర్ (వెస్ట్), ముంబయి-400028.
ఇమెయిల్: karthi.govindasamy@omkaraarc.com టెలి.: 044-24323033
అధీకృత అధికారి ఎం.నం. +91 9344684194/+91 9884062068

(అనుబంధం-IV-A)
(నిబంధన 9(1)తో చదవగల 8(6)ని చూడండి)
స్థిరాస్తి అమ్మకం కొరకు ఇ-వేలం కోసం బహిరంగ ప్రకటన

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 9(1)తో చదవగల రూల్ 8(6) నియమంతో చదవగల ది సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్ 2002 ("సర్ఫేసి చట్టం") క్రింద స్థిరాస్తుల అమ్మకం కొరకు ఇ-వేలం అమ్మకపు ప్రకటన.

ఇందుమూలంగా సాధారణ ప్రజానీకానికి మరియు ప్రత్యేకించి రుణగ్రహీత(లు)/ హామీదారు(లు)/తాకట్టుదారు(ల)కు ప్రకటన ఇవ్వడమేమనగా, సెక్యూర్డు క్రెడిటర్‌కు తాకట్టుపెట్టిన/ చార్జ్‌చేసిన దిగువ వివరించినఆస్తిని **ఓంకార అసెట్స్‌రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్(ఓఏఆర్‌పిఎల్)** యొక్క అధీకృత అధికారి స్వాధీనంలోకి తీసుకున్నారు, దీనిని ఇ-వేలం ద్వారా విక్రయించుటకు ప్రతిపాదించబడినది. తదుపరిగా, ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్స్ ప్రైవేట్ లిమిటెడ్ (ఓఏఆర్‌పిఎల్) (ఓంకార పిఎస్ 33/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్న), అసైనర్ కంపెనీ నుండి అంతర్లీన సెక్యూరిటీపాటుగా ఇడెల్‌వీస్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ (అసైనర్ కంపెనీ) నుండి అసైన్‌మెంట్ అగ్రిమెంట్ తేది.30.03.2021 ఆధారంగా దిగువ ఖాతాల యొక్క పూర్తి బాకీపడిన డెట్స్‌ను పొందింది. తదనుగుణంగా, సెక్యూరిటీ ఎన్‌ఫోర్స్ మరియు బకాయిల రికవరీ కొరకు అసైనర్ కంపెనీ మరియు ఎంపావర్డ్ యొక్క షూస్‌లోకి ఓఏఆర్‌పిఎల్ ప్రవేశించింది. ఓఏఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారిగా చట్టపరమైన స్వాధీనతా ద్వారా దిగువ పేర్కొన్న సెక్యూర్డు ఆస్తిని భౌతికంగాస్వాధీనంలోకి తీసుకున్నారు. ఇపుడు, ఓఏఆర్‌పిఎల్ యొక్క అధీకృత అధికారి ఇందుమూలంగా బకాయిల రికవరీ కొరకు దిగువ పేర్కొన్న సెక్యూర్డు ఆస్తుల అమ్మకానికి ఉద్దేశిస్తున్నారు మరియు సంబంధిత రుణగ్రహీత మరయు సహ-రుణగ్రహీతల నుండి సెక్యూర్డు క్రెడిటర్‌గా ఓఏఆర్‌పిఎల్ కు సంబంధిత కాలమ్ బకాయిలలో చూపిన మొత్తాల రికవరీ కొరకు 'ఎక్కడ ఎలా ఉన్నది' మరియు "అది అక్కడ అలాగే" మరియు "కోర్స్ లేకుండా" ప్రాతిపదికన సర్ఫేసి చట్టం యొక్క సెక్షన్స్ 13(2) మరియు (4) యొక్క నియమాల క్రింద సంక్రమించిన హక్కులు & అధికారాలను వినియోగిస్తూ ఆస్తులు విక్రయించబడుతుంది. రుణగ్రహీతలు/హామీదారు/ తనఖాదారులు(లు), సెక్యూరిటీలు, యజమాని, బకాయిలు, సెక్షన్ 13(2)క్రింద పంపబడిన డిమాండ్ నోటీసు తేదీ, స్వాధీనతా తేదీ, రిజర్వ్ ధర, బిడ్ పెంపు మొత్తం, ధరావత్తు(ఈఎండి), సెక్షన్ 13(2)కింద పంపబడిన వివరాలు తనిఖీ తేదీ&సమయం వివరాలు క్రింది విధంగా ఇవ్వబడ్డాయి:

రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీత/తాకట్టుదారుల పేరు: శ్రీమతి గజ్జల సురేఖ / శ్రీ గజ్జల బాబు రాజేంద్ర ప్రసాద్.

సెక్యూర్డు అసెట్ వివరాలు: గిఫ్ట్ సెటిల్‌మెంట్ డీడ్ డాక్యుమెంట్ నెం.1386/2005, తేది.6.10.2005 ప్రకారం ఆస్తి శ్రీ.గజ్జల బాబు రాజేంద్రప్రసాద్‌కు చెందినది. వెంకటగిరి-అర్బన్‌లో సర్వే నెం.279 మరియు డోర్ నెం.22-455/1, పీర్లాతిపేట, వెంకటగిరి, వెంకటగిరి, వెంకటగిరి సబ్ డిస్ట్రిక్ట్, గూడూరు-రిజిస్ట్రేషన్, ఎస్‌పిఎస్ నెల్లూరు జిల్లాలోని 825చ.అ.లు లేదా 91.66 చ.గ.ల విస్తీర్ణంతో టౌన్ ఏరియాలో నిర్మించిన ఇంటి యొక్క ఓపెన్ సైట్ మొత్తం మరియు సరిహద్దులు: ఉత్తరం: ఎం.డి.ఖాదర్ బాషా సైటు, తూర్పు: గజ్జల మల్లీశ్వరమ్మ ఇల్లు; దక్షిణం:స్టవరం మున్నయ్య ఇల్లు మరియు పడమర: రోడ్డు, ఈ సరిహద్దులలో తూర్పు నుండి పడమర 30 అ.లు (9.144 మీటర్లు) మరియు ఉత్తరం నుండి దక్షిణం 27.5 అ.లు (8.382 మీటర్లు) మొత్తం ఏరియా 825 చ.అ.లు లేదా 91.66 చదరపు గజాలు మరియు పేర్కొన్న స్థలం ఆర్‌సిసి రూఫ్ ఇల్లు విస్తీర్ణం 825చ.అ.లు, డోర్లు, డోర్ ఫ్రేమ్స్, విద్యుత్ సర్వీస్ కనెక్షన్ మొదలైనవి

ఆస్తి యజమాని	శ్రీ గజ్జల బాబు రాజేంద్ర ప్రసాద్
డిమాండ్ నోటీసు తేదీ	17.04.2018
భౌతిక స్వాధీనతా తేదీ	08.05.2019
రిజర్వ్ ధర	రూ.14,00,000 (రూపాయలు పద్నాలుగు లక్షలు)
ఈఎండి	రూ. 1,40,000 (రూపాయలు లక్షా నలభై వేలు మాత్రమే)
బిడ్ ఇంక్రిమెంట్ మొత్తం	రూ. 10,000 (రూపాయలు. పదివేలు మాత్రమే)
ఆస్తి తనిఖీ తేదీ & సమయం	అధీకృత అధికారితో ముందస్తు అనుమతి ద్వారా, మొబైల్ నెం.9344684194
23.12.2024 నాటికి బకాయిలు	రూ.59,88,325 (రూపాయలు యాభై తొమ్మిది లక్షల ఎనభై ఎనిమిది వేల మూడు వందల ఇరవై ఐదు మాత్రమే)
ఖాతా వివరాలు	ఖాతా నెం: 344905001015, లబ్ధిదారుని పేరు: ఓంకార పిఎస్ 33/2020-21 ట్రస్ట్, బ్యాంక్ పేరు: ఐసిఐసిఐ బ్యాంక్, బ్రాంచ్: బాంద్రా (ఇ), ముంబయి ఐఎఫ్ఎస్‌సి కోడ్: ICIC0003449
ఇ-వేలం తేదీ & సమయం	29 జనవరి, 2025 మ.12.00 నుండి 1.00 గం.ల మధ్య
పాల్గొనుటకు బిడ్ లేఖ/ కెవైసి పత్రం/ ఈఎండి యొక్క రుజువు సమర్పించడానికి చివరి తేదీ మరియు సమయం	27 జనవరి, 2025 సా.4:00 గంటలలోపు

వేలంయొక్క నియమ & నిబంధనలు: అమ్మకం యొక్క వివరణాత్మక నియమ నిబంధనల కొరకు దయచేసి సెక్యూర్డు క్రెడిటార్ (ఓఏఆర్‌పిఎల్) వెబ్‌సైట్: http://omkaraarc.com/auction.phpలో లేదా సర్వీస్ ప్రొవైడర్ వెబ్‌సైట్: https://www.banke auctions.com లో కల్పించిన లింక్‌ను చూడండి.

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని 9(1)తో చదవగల రూల్ 8(6) క్రింద అమ్మకం కొరకు చట్టబద్ధమైన ప్రకటన

సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్, 2002లోని 9(1) తో చదవగల రూల్ 8(6) క్రింద మరియు సెక్యూరిటైజేషన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ చట్టం, 2002 యొక్క నియమాలను అనుసరించి పై పేర్కొన్న రుణ ఖాతాకు సంబంధించి రుణగ్రహీత(ల)కు 30 (ముప్పై) రోజుల ఈ నోటీసు కూడా తప్పనిసరి నోటీసుగా ఉంటుంది. 21.12.2024 నుండి తదుపరి వడ్డీ మరియు ఖర్చులు & వ్యయాలతోసహా పై పేర్కొన్న బాకీపడిన బకాయిలను చెల్లించుటచే వారి కోరితే ఆస్తుల విమోచనానికి సలహాతో పైన సూచించిన తేది మరియు సమయానికి వేలం/ అమ్మకం ద్వారా అమ్మకం నిర్వహించుటకు గురించిన సమాచారం ఇవ్వబడుతున్నది. చెల్లింపులు చేయుటలో డిఫాల్ట్ చెందిన విషయంలో, సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 8(5) క్రింద నిర్దేశించిన ఏదేని విధానాల ద్వారా అధీకృత అధికారి/ సెక్యూర్డు క్రెడిటర్ విచక్షణ మేరకు ఆస్తి విక్రయించబడును.

తేది:23.12.2024
ప్రదేశం: చెన్నై

కార్తీ గోవిందసామి
అధీకృత అధికారి,
మొబైల్ నెం: 9344684194
ఓంకార అసెట్స్ రీకన్‌స్ట్రక్షన్ ప్రైవేట్ లిమిటెడ్
(ఓంకార పిఎస్ 33/2020-21 ట్రస్ట్ యొక్క ట్రస్టీగా దీని సామర్థ్యంలో వ్యవహరిస్తున్నది)

AXIS BANK LIMITED

రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపిసి-నెల్లూరు/ 22/1223/ఏ-1, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు-524003

రూల్-8(1) క్రింద లాంఛనప్రాయ స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, **యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్** (పూర్వం యుటిఐ బ్యాంక్ లిమిటెడ్‌గా పిలువబడినది) యొక్క అధీకృత అధికారి, దీని రిజిష్టర్డు ఆఫీస్: "త్రిషుల్", సామర్తేశ్వర్ టెంపుల్ ఎదురుగా, లా గార్డెన్ దగ్గర, ఎల్లిస్‌బ్రిడ్జి, అహ్మదాబాద్-380006, ఇతర దీని బ్రాంచ్ ఆఫీసు:**రిటైల్ లెండింగ్ మరియు పేమెంట్ గ్రూప్ (లోకల్ ఆఫీసు/బ్రాంచ్): యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్, సిపిసి-నెల్లూరు/22/1223/ఏ-1, 1వ అంతస్తు, జిటి రోడ్, నెల్లూరు-524003**వద్ద కలిగియుండి మరియు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 కింద మరియు SARFAESI చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలతో రుణగ్రహీత / హామీదారులు / తనఖాదారులను కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీచేయబడినది.

క్ర. సం.	దరఖాస్తుదారు/ సహ-దరఖాస్తుదారు/హామీదారుల పేరు/ చిరునామా	బాకీ రూ.లలో	ఈక్విటబుల్ తాకట్టుకు ఆఫర్‌చేసిన ఆస్తి మరియు స్వాధీనతా తేది
1	1) **శ్రీ పల్లపోతుల సత్యనారాయణ సెట్టి** తండ్రి పి.శ్రీనివాసుల సెట్టి, ఇ.నెం:18/339, రంగయ్యాగారి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప-516360, **ఇక్కడ కూడా: శ్రీ. పల్లపోతుల సత్యనారాయణ** తండ్రి శ్రీనివాసుల సెట్టి, ఫ్లాట్ నెం.503, గోకుల్ అపార్ట్‌మెంట్, వైఎంఆర్ కాలనీ, ప్రొద్దుటూర్ టౌన్, కడప-516360, 2) **శ్రీమతి పి సాయి స్నేహిత** తండ్రి సత్యనారాయణసెట్టి, ఇ.నెం.18/339, రంగయ్యాగారి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప-516360, **ఇక్కడ కూడా: శ్రీమతి పి.సాయి స్నేహిత** తండ్రి సత్యనారాయణ సెట్టి, ఫ్లాట్ నెం.503, గోకుల్ అపార్ట్‌మెంట్, వైఎంఆర్ కాలనీ ప్రొద్దుటూరు టౌన్, కడప-516360, 3) **శ్రీమతి పల్లపోతుల సాయి సంహిత** తండ్రి సత్యనారాయణ సెట్టి, ఇ.నెం.18/339, రంగయ్యాగారి వీధి, ప్రొద్దుటూరు టౌన్, కడప-516360, **ఇక్కడ కూడా: శ్రీమతి పల్లపోతుల సాయి సంహిత** తండ్రి సత్యనారాయణ సెట్టి, ఫ్లాట్ సత్యనారాయణ సెట్టి :503, గోకుల్ అపార్ట్‌మెంట్, వైఎంఆర్ కాలనీ ప్రొద్దుటూరు టౌన్, కడప-516360, 4) **శ్రీ రాచమడుగు వెంకట రమణ గుప్త** తండ్రి ఆర్.శ్రీనివాసరావు, ఇ.నెం:7/129, మెయిన్ బజార్ చాగలమర్రి, కర్నూలు-518553. **డిమాండ్ నోటీసు తేదీ:** 23.09.2024 **ఎన్‌పిఏ తేదీ :** 27-08-2024	రూ. 64,33,540/- (రూపాయలు అరవైనాలుగు లక్షల ముప్పైమూడువేల ఐదువంద నలభై మాత్రమే)	పత్రం నెం.4250/2001, తేది.26.11.2001, ఎస్‌ఆర్‌ఓ ప్రొద్దుటూరు ఆధారంగా శ్రీ పి.సత్య నారాయణ సెట్టి వారిపేరునగల సర్వే నెం.138, 140, 141-1, 142-2లోని 855.5చ.అ.ల విస్తీర్ణపు ఆర్‌సిసి రూమ్ నెం.66, డోర్ నెం.11/717, హెచ్.ఎస్.సి.నెం:24595 కలిగిన మోదమీడిపలి, కొత్తపల్లి పంచాయతీ గ్రామ పరిమితులు, "శ్రీ పట్టాభి రామ హోల్ సేల్ మండి మర్చంట్ అసోసియేషన్ షాపింగ్ కాంప్లెక్స్", ప్రొద్దుటూరు మండలం, ప్రొద్దుటూరు సబ్ డిస్ట్రిక్ట్, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా మరియు కడప జిల్లాలోని కమర్షియల్ బిల్డింగ్ ఆస్తిమొత్తం భాగం మరియు **సైట్ విస్తీర్ణపు కొలతలు:** తూర్పు నుండి పడమర: 58 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం: 14 3/4 అ.లు, **తూర్పు:** కాంప్లెక్స్ రస్తా, **పడమర:** కాంప్లెక్స్ రస్తా, **ఉత్తరం:** ఎం.వి.చలమయ్య & ఎం.వి.లక్ష్మీ నారాయకు చెందిన రూమ్ నెం.65, **దక్షిణం:** ఏ.అమృతవల్లికి చెందిన రూమ్ నెం.67. **లాంఛనప్రాయ స్వాధీనతా:** 17-12-2024
2	1) **శ్రీ కటారు వీరన్న** తండ్రి నడిపి వీరన్న, ఇ.నెం.3/56-ఏ, మెయిన్ బజార్ ఓనిపెంట, కడప-516173. 2) **శ్రీమతి కటారు దుర్గా వాణి** తండ్రి కటారు వీరన్న, ఇ.నెం.3/56-ఏ, మెయిన్ బజార్ ఓనిపెంట, కడప-516173, 3) **శ్రీ అశోక్ కుమార్ బందితిరుమలకొండ గారి** తండ్రి బండి తిరుమల కొండుగారి వెంకట రమణ, ఇ.నెం.10/128-4, విజయ నగర్ కాలనీ, అంకాలమ్మ దేవాలయం దగ్గర, మైదుకూరు ఎస్. మైదుకూరు, కడప-516172, 4) **శ్రీమతి కటారు నడిపి వీరన్న** తండ్రి వీరన్న, ఇ.నెం.3/56-ఏ, మెయిన్ బజార్ ఓనిపెంట, కడప-516173. **డిమాండ్ నోటీసు తేదీ:** 31-07-2024 **ఎన్‌పిఏ తేదీ :** 02-11-2023.	రూ. 10,11,797/- (రూపాయలు పదిలక్షల పదకొండువేల ఏడువందల తొంభైఏడు మాత్రమే)	షత్రం నెం.867/2014 తేది.16.06.2024, ఎస్‌ఆర్‌ఓ మైదుకూరు ఆధారంగా శ్రీ. వీరన్న పేరునగల మైదుకూరు, సాయినాథపురం, పాత సాయిబాబా ఆలయ ప్రాంతం, 14వ వార్డు, మైదుకూరు టౌన్, మైదుకూరు మునిసిపాలిటీ, మైదుకూరు సబ్-జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, వైఎస్ఆర్ కడప జిల్లాలోని నివాసిత ఆస్తి మొత్తం భాగం, సర్వే నెం.105/2 లోని డి.నెం.14/13 ఆధారంగా ఎక 0.01 సెంట్లు 650 చ.లింకులు లేదా 80 చ.గ.లు లేదా 560 చ.అ.లలోకలదు. **సైట్ విస్తీర్ణపు కొలతలు:** తూర్పు నుండి పడమర: 22.75 లింకులు లేదా 15.00 అ.లు లేదా 04.55 మీటర్లు, ఉత్తరం నుండి దక్షిణం: 72.72 లింకులు లేదా 48 అ.లు లేదా 14.54 మీ.లు. **ఇంటి కొలతలు:** తూర్పు నుండి పడమర: 21.21 లింకులు లేదా 14.00 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం: 60.60 లింకులు లేదా 40 అ.లు లేదా 12.12 చ.మీ.లు. **సరిహద్దులు: తూర్పు:** బండి తిరుమలకొండుగారి రామకృష్ణయ్య ఇంటి జాయింట్ వాల్, **దక్షిణం:** రాస్తా, **పడమర:** బండి పుల్లయ్య తండ్రి పుల్లయ్య ఉమ్మడి గోడ మరియు సైటు, **ఉత్తరం:** భూమిరెడ్డి సుందరం ఇతరులకు విక్రయించిన స్థలం. పై సరిహద్దులలో 80 చదరపు గజాల విస్తీర్ణంలో ఆర్‌సిసి నిర్మాణాలు, అందులో మొత్తం నిర్మితమైన ఏరియా 502 చ.అ.లు, మొత్తం కార్పెట్ ఏరియా 426.7 చ.అ.లు మరియు మొత్తం సేలబుల్ ఏరియా 80 చ.గ.లు. **లాంఛనప్రాయ స్వాధీనతా: 17-12-2024**
3	1) **శ్రీ మార్తల వెంకటేశ్వర రెడ్డి** తండ్రి వెంకట రెడ్డి, ఇ.నెం.2/1.2/2.2/3, గుడిపాడు గ్రామం, దువ్వూరు మండలం, గుడిపాడు, కడప-516175, **ఇక్కడ కూడా: మార్తల వెంకటేశ్వర రెడ్డి** తండ్రి వెంకట రెడ్డి, ఇ.నెం.21/184, గుడిపాడు, దువ్వూరు కడప-516175. 2) **శ్రీమతి మార్తల దశగిరమ్మ** భర్త వెంకటేశ్వర రెడ్డి, ఇ.నెం.2/1.2/2.2/3, గుడిపాడు గ్రామం, దువ్వూరు మండలం, గుడిపాడు, కడప-516175, ఇక్కడ కూడా: శ్రీమతి మార్తల దస్తగిరమ్మ శ్రీ వెంకటేశ్వర రెడ్డి, ఇ.నెం.21/184, గుడిపాడు, దువ్వూరు కడప-516175. **డిమాండ్ నోటీసు తేదీ:** 23-09-2024 **ఎన్‌పిఏ తేదీ :** 21-08-2024	రూ. 26,57,259/- (రూపాయలు ఇరవైఆరు లక్షల యాభైఏడువేల రెండువందల యాభై తొమ్మిది మాత్రమే)	షత్రం నెం.1069/2018 తేది.06.12.2018, ఎస్‌ఆర్‌ఓ దువ్వూరు ఆధారంగా శ్రీ ఎం.వెంకటేశ్వర రెడ్డి వారిపేరునగల డోర్ నెం.2/1, 2/2& 2/3, సర్వే నెం.155/2, ఆర్‌సిసి ఇల్లు కలిగిన 227.6 చ.గ.ల విస్తీర్ణంలోని కడప జిల్లా, ప్రొద్దుటూరు రిజిస్ట్రేషన్ జిల్లా, దువ్వూరు సబ్ డిస్ట్రిక్ట్, గుడిపాడు గ్రామ పంచాయతీ, గుడిపాడు గ్రామంలోని నివాసిత ఆస్తి మొత్తం భాగం. **సరిహద్దులు: తూర్పు:** రాస్తా, **పడమర:** ఎం.నారాయణ రెడ్డి మరియు పి. రామ గుర్రప్ప ఇండ్లు, **ఉత్తరం:** ఎం. బాలవెంకట రెడ్డి ఇంటి ఉమ్మడి గోడ, **దక్షిణం:** కడప- కర్నూలు పాత రోడ్డు. **సైట్ కొలతలు 227.6 చ.గ.లు:** తూర్పు నుండి పడమర: 32 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం: 64 అ.లు, గ్రౌండ్ ఫ్లోర్ కొలతలు 1728 చ.అ.లు తూర్పు నుండి పడమర:32 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం:54 అ.లు, ఆర్‌సిసి మోహదీ కొలతలు 1728 చ.అ.లు: తూర్పు నుండి పడమర : 32 అ.లు, ఉత్తరం నుండి దక్షిణం: 54 అ.లు, పై సరిహద్దులలోపు 227.6 చ.గ.ల విస్తీర్ణంలో ఉన్న ఆర్‌సిసి ఫ్రేమ్డ్ నిర్మాణాలు, దానిపై గ్రౌండ్ ఫ్లోర్, మొదటి అంతస్తు మరియు రెండవ అంతస్తు ఉన్నాయి. **లాంఛనప్రాయ స్వాధీనతా: 17-12-2024**

తేది : 23-12-2024
ప్రదేశం : ఆంధ్రప్రదేశ్

సం/- అధీకృత అధికారి,
యాక్సిస్ బ్యాంక్ లిమిటెడ్